# మనసాక్షి
మీకోసం

09-08-2026 ఆదివారం


**BREAKING EDITION**



# అండగా ఉంటా.. కెసిఆర్

## పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసీఆర్

## కెసిఆర్ కు దారి పొడవున అభిమానుల స్వాగతం

**మన సాక్షి హైదరాబాద్**

తెలంగాణ ఉద్యమ నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి, పరామర్శించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.పార్టీ అధినేతకు దారి పొడవునా నాయకులు , కార్యకర్తలు , అభిమానుల అభివాదం నర్సంపేట కు వెళ్తున్న బి.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్ కి రోడ్డు మార్గంలో పలు చోట్ల పార్టీ నాయకులు , అభిమానులు భారీ సంఖ్యలో గుమిగూడి జై తెలంగాణ జై కేసీఆర్ అని నినదిస్తూ అభివాదం చేస్తున్నరు. తమ మొబైల్ ఫోన్లలో ఫోటోలు , వీడియోలు తీసుకుంటున్నరు. గ్రామాలు , పట్టణాల కూడళ్లలో ఉండి అభిమాన నాయకుడి కోసం ఎదురు చూస్తున్నరు.











# ఘనంగా బోనాలు

## పోతురాజుల విన్యాసాలు





**రాజేంద్రనగర్ ఆగస్టు 9, మనసాక్షి :**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతికగా నిలిచే బోనాల పండుగ అత్తాపూర్ సర్కిల్ పరిధిలో ఘనంగా జరిగాయి. అత్తాపూర్, కాటేదాన్, మైలార్ దేవ్ పల్లి బబుల్ రెడ్డి నగర్, శివరాంపల్లి, బుద్వేల్ రైల్వే స్టేషన్, తదితర కాలనీలోని ఆయా అమ్మవారి ఆలయాల వద్ద ఉదయం నుంచి స్థానిక నాయకులు, భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. దీంతో ఆలయాల పరిసరాలలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పలు కాలనీల అమ్మవారి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుద్వేల్ రైల్వే స్టేషన్ లో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేను స్థానిక బస్తీపెద్దలు మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్, కుమార్ యాదవ్, రాజు, తదితరులు శాలువాలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం పోతురాజుల నృత్యలతో అమ్మవారికి బోనం సమర్పించారు. అదేవిధంగా రాజేంద్రనగర్ మాజీ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్, మైలార్ దేవ్ పల్లి మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిలు కూడా ఆలయాలను సందర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో స్థానిక నేతలు, యువత, భక్తులు పాల్గొన్నారు.






# వైన్స్‌లు సిండికేట్ లేదంటా?

**అనంతగిరి ఆగస్టు 9 మన సాక్షి**

అనంతగిరి మండల కేంద్రంలోని ఓ వైన్ షాప్ నిర్వాణపై గ్రామంలోని బెల్ట్ షాప్ నిర్వాహకులు స్థానికుల నుంచి పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి గ్రామాల్లో విక్రయించే మద్యం తమ వైన్ షాపు నుంచి కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని అందుకే ప్రతి కోటర్ సీసాపై ప్రత్యేక స్టిక్కర్ వేస్తున్నారని ఆరోపిస్తున్నారు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసిన మద్యం సీసాలపై స్టిక్కర్లు లేకుండా తమ అనుచరులతో తనిఖీలు చేయించి స్వాధీనం చేసుకుంటున్నారని బెల్టు షాపుల నిర్వాహకులు ఆరోపిస్తున్నారు దీంతో తాము స్వేచ్ఛగా వ్యాపారము చేసుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు సిండికేట్ లేదని చెప్తున్నప్పటికీ క్వార్టర్ సీసా లపై ప్రత్యేక స్టిక్కర్లు ఎందుకు వేస్తున్నారనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి మరోవైపు వైన్ షాప్ ప్రధాన చౌరస్తాలో ఉండటంతో మద్యం సేవించిన వారు రోడ్డుపైకి రావటం వల్ల తరచూ ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని స్థానికులు చెప్పుచున్నారు అదే ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలు రద్దీగా ఉండే ప్రదేశాలు ఉండడంతో మహిళలు విద్యార్థులు వృద్ధులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వైన్ షాప్ నిర్వాణ క్వా టర్ సీసాలపై స్టిక్కర్ల వ్యవహారం బెల్ట్ షాపులపై జరుగుతున్నట్లు చెబుతున్న తనిఖీలపై ఎక్సైజ్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## ఆగస్టు 15న తెలంగాణలో ప్రారంభించబోయే కొత్త పథకాలు ఇవే..!

**మన సాక్షి, తెలంగాణ బ్యూరో :**

తెలంగాణ ప్రభుత్వం స్వాతంత్ర దినోత్సవం (ఆగస్టు 15) సందర్భంగా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించబోతున్నది. కొత్త పథకాలు ప్రారంభించడంతో పాటు గతంలో అమలు చేస్తున్న పథకాలను విస్తరించనున్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లా కేంద్రంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని దాంతో పాటు కొత్తగా 2.25 లక్షల మందికి చేయూత పింఛన్లు ప్రారంభించనున్నారు. అదేవిధంగా ఐదు లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 34 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందించే పథకం, గిగ్ వర్కర్లకు చట్టపరమైన రక్షణ, సనత్ నగర్ లో టీమ్స్ ప్రారంభం, మూసీ పునరుజీవన ప్రాజెక్టులపై కీలక ప్రకటన, సెప్టెంబర్ లో ఇందిరమ్మ టవర్లకు శంకుస్థాపన, ఈ పథకాలని ఆగస్టు 15వ తేదీన ప్రారంభించనున్నారు.



## గోదావరిఖనిలో ముత్యంరాజు గురుస్వామికి సన్మానం

**సూర్యాపేట ఆగస్టు 9 మనసాక్షి**

పెద్దపలి జిల్లా గోదావరిఖని లో జరిగిన అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణా రాష్ట్ర కార్యవర్గ సమావేశం, జిల్లా కమిటీ ఎన్నికల సందర్భంగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్. రంగు ముత్యం రాజు గురుస్వామి ని కమిటీ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ టీ వి పుల్లం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర లలో ధర్మ ప్రచార సభ ద్వారా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అయ్యప్ప తత్త్వం భక్తుల చేరువకు తీసుకు వెళ్ళాలాని కోరారు. హిందూ దర్మం పరిరక్షనకు ప్రతి ఒక్క అయ్యప్ప భక్తుడు కృషి చేయాలన్నారు. నారాయణ తోడ్ లో నిర్వహిస్తున్న ఏ బి ఏ పి అన్నదానం భవన నిర్మాణానికి, అన్నదానం నకు భక్తులు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా తనను సన్మాంచిన పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులకు ముత్యం రాజు కృతజ్ఞతలు తెలిపారు.

